జమీన్ రైతు

Regd. No. H. NL. 16
సంపుటి: 58 సంచిక: 27
స్థాపితం: 1930
3-7-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

వీపీ సింగ్ రాకపై అనేక అనుమానాలు

(మా హైదరాబాదు ప్రతినిధి)

మాజీ ఆర్థిక, రక్షణశాఖల మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ హైదరాబాదు రావడంపై రాష్ట్ర కాంగ్రెసులో అయోమయ వాతావరణం నెలకొన్నది. [illegible] ఏడవ తేదీన రాజస్థాన్ కష్టశ్రమల సంఘం ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి ఆయన హైదరాబాదు వస్తున్నారు. అయితే శ్రీ సింగ్ హైదరాబాదు ఆగమనం కేవలం ఇందుకోసమేనా? కొత్త రాష్ట్రపతి ఎన్నికలకు ముందుగా కాంగ్రెసు వ్యతిరేక ప్రభుత్వం అధికారంలోవున్న రాష్ట్రాన్ని సందర్శించడంలో రాజకీయ పరమార్థం ఏమైనా ఉన్నదా? అన్న విషయం తెలియదు. దేశ రాజకీయాలను సంక్షోభ స్థాయికి తీసుకువెళ్ళిన ఇటీవల పరిణామాల నేపథ్యంలో శ్రీ సింగ్ దక్షిణాదికి రావాలని అందులోను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని నిర్ణయించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. శ్రీ సింగ్‌కు మామూలు తర్తిలో ఆహ్వానం పంపిన రాజస్థానీ కష్టశ్రమల సంఘానికికూడా ఆయన వస్తామని చెప్పడం ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే గత సంవత్సరం అడిగితే ఆయన రాలేమని చెప్పారట.

శ్రీ సింగ్ హైదరాబాదు రావడంతో పరోక్షంగా కాంగ్రెస్‌వాదుల హస్తం వున్నదా? అన్న ప్రశ్నతోపాటు తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహంకూడా ఏమైనా వున్నదా? అన్న ప్రశ్నకూడ ఉదయిస్తున్నది. శ్రీ సింగ్‌కు హైదరాబాద్‌లో ప్రభుత్వం ప్రత్యేక అతిథి మర్యాదలు ఏమైనా చేస్తుందేమో చూడవలసి వుంది. అదే సమయంలో కాంగ్రెసు పార్టీలో ఏ ఒక్కరైనా విమానాశ్రయానికి వెళ్ళడం, లేక ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్ళి కలుసుకోవడం వంటివి చేస్తారా? అన్న విషయంకూడా చూడవలసివుంది. మాజీ ముఖ్యమంత్రి ఒకర్ని, మాజీ పి.సి.సి. అధ్యక్షుడు ఒకరు శ్రీ సింగ్‌కు పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్లు. అదే విధంగా

—కొరవ 12వ పేజీలో

ధృవపడని వదంతులు

- ఒక మాజీ ముఖ్యమంత్రి
- ఒక మాజీ పి సి సి అధ్యక్షుడు
- ఇద్దరు ముగ్గురు మాజీతెలంగాణా మంత్రులు

పరోక్షంగా సింగ్‌కు మద్దతునిస్తున్నారా?

శ్రీనివాసులురెడ్డి మీద లోకాయుక్తకు ఫిర్యాదు?

(మా హైదరాబాదు ప్రతినిధి)

రాష్ట్ర రాజకీయాలలో రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇటీవల కాలంలో ఎంతగానో వివాదాస్పదంగా మారారు. ఒక్కొక్క సమయంలో ఆయన తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్.టి. రామారావుకంటే కూడ వివాదాస్పదంగా మారారా అనిపిస్తున్నది. శ్రీనివాసులురెడ్డి విరుచుకుపడని వ్యక్తులు కనిపించడం లేదు. రాష్ట్ర గవర్నరుపైన విరుచుకు పడ్డారు: కేంద్ర కాంగ్రెసు నాయకులను దుయ్యబట్టారు. పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావుపై కాలుదువ్వారు. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్ కేంద్రానికి తొత్తు అన్నారు. నెల్లూరు జిల్లాలో ఆదినుంచి శత్రుత్వం వున్న శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిని వదిలిపెట్టి అత్వాను తెలుగుదేశంలో ఒక

—కొరవ 12 వ పేజీలో

దుష్ప్రచారములు నమ్మకండి

Crown TV

ఎన్నడూలేనంతగా దేశంలోను, నెల్లూరు జిల్లాలోను అత్యుత్తమ స్థాయికి చేరుకొన్న కారణంగా

డీలర్లుకాని కొంతమంది T. V. లను "అసెంబ్లింగ్" చేసి మరియు ఇతరత్ర కొనుగోలుచేసి CROWN TV ప్రతిష్టకు భంగము కలిగించురీతిగా ప్రచారములు చేయుచున్నారు. అట్టివారివలన మీరు నష్టపోవద్దు.

నేరుగా CROWN కంపెనీవారిచే నియమింపబడి, సర్వీసింగ్‌లో కంపెనీచే తరిఫీదు చేయబడిన ఇంజనీర్లు కలిగి, 10 సం. పైగా CROWN TV ద్వారా మీకు సేవలు చేయుచున్న ఏకైకసంస్థ నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఏకైక ఆథరైజ్డ్ షోరూం:

స్టీరియో సౌండ్స్

(ఇండియన్ బ్యాంక్ ఎదురుగా)

ట్రంకురోడ్డు (ఫోన్: 5428) నెల్లూరు-1

పది లక్షలమందికి పైగా స్వంతంచేసుకొన్న ఏకైక టి. వి. CROWN T.V.

అనధికార డీలర్లకు కాలమే సమాధానం ఇస్తుంది.

నెల్లూరు జిల్లా రికార్డ్

సింహపురిలో కొదమసింహంలా విజృంభించిన నందమూరి బాలకృష్ణ తనరికార్డును తానే అధిగమించి ఎవరూ సాధించలేని రికార్డు సృష్టించిన ఏకైక చిత్రం.

మొదటివారం అర్చన, కావేరి ఏ/సి లలో

రూ2,48,912=00.ల వసూలుచేసి

నెల్లూరుజిల్లా రికార్డుగా

నిలచిన శుభసందర్భంలో


కళ్యాణిఫిలింస్ వారికి,

బాలకృష్ణ అభిమానులకు,

నెల్లూరుజిల్లాప్రేక్షకులకు,

ముఖ్యంగా స్త్రీప్రేక్షకులకు

మా హృదయపూర్వక కృతజ్ఞతలు.



భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్

మువ్వగోపాలుడు

ఎస్.గోపాల్‌రెడ్డి B.Sc.AG.

కోడిరామకృష్ణ

వి. ఆర్. కాలేజి కమిటీ రద్దు- ప్రత్యేకాధికారి నియామకం?

వి.ఆర్. కాలేజీ కమిటీ త్వరలో రద్దు కాబోతున్నదా? దాని స్థానంలో ప్రత్యేక అధికారినియామకమే జరగబోతున్నదా? పేపర్లు చూస్తుంటే ఈవిధంగా జరిగితే బాగుండునని ఎవరికి వారికి అనిపించకమానదు. ఎందుకంటే ఈ కమిటీ ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు ఈ కమిటీ చేసిన అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలు, అవినీతి కార్యకలాపాలు అన్నీ ఇన్నీ కావు. ఈ కమిటీ ఏర్పడిన కొత్తలో ఈ కమిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న కాలేజీ ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఎన్నో కొత్త కోర్సులు ప్రవేశపెడతారని, ఎన్నో కొత్త భవనాలు నిర్మిస్తారని, ఎన్నో కొత్త ఫర్నిచర్ సమకూర్చుతారని, ఎన్నో కొత్త ఉద్యోగాలు కల్పిస్తారని, ఎన్నో కొత్త ఆదాయమార్గాలు ఏర్పరుస్తారని, ఎన్నో కొత్త ఆకర్షణలు ప్రవేశపెడతారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని ఈ కమిటీ ఏర్పడిన తరువాత ఈ కమిటీ చేసిన అభివృద్ధి ఏమీ లేదు సరికదా, ఉన్న అభివృద్ధి కూడా కుంటుపడిపోయింది. ఈ కమిటీ ఏర్పడిన తరువాత ఈ కమిటీ చేసిన అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలు, అవినీతి కార్యకలాపాలు అన్నీ ఇన్నీ కావు.

జమీన్ రైతు

రైతులపాలిట శాపాలు!

అల్లర్లతో, అక్రమాలు, హైకోర్టు స్టేలతో నిల్చిపోయిన వాటి తప్ప, తక్కిన అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు ఎన్నికలు పూర్తి అయ్యాయి; ఫలితాలుకూడా ప్రకటింపబడినాయి. పార్టీ చిహ్నంతో పోటీలు జరగలేదు కాబట్టి గెలుపు ఓటములు ఎవరివి అనేది ఖచ్చితంగా తేల్చిచెప్పలేము కాని ఎంత అధికార దుర్వినియోగం చేసినా పాలకపక్షమైన తెలుగుదేశం ఆశించినంత ఘనమైన ఫలితాన్ని పొందలేకపోయింది. మండల ఎన్నికల తర్వాత, సహకార ఎన్నికలు అధికారపక్షానికి అభూతం కాకపోయినా ఆశాభంగమని చెప్పడంలో అతిశయోక్తిలేదు.

'సింగిల్ విండో' అనేది పెద్ద ప్రహసనంగానే తయారైంది; పదిహేనురూపాయల దొంగసభ్యత్వంతో సహకారసంఘాల సూత్రమే దెబ్బతినిపోయింది. ఇప్పటికే స్వాహాకారసంఘాలుగా అపవాదున్న సహకారసంఘాలు మరింత చెడ్డపేరుకు గురికావడమేకాదు; అందులో ఇప్పుడున్న సహకారంకూడా లోపించి స్వార్థం పూర్తిగా చోటుచేసుకుంటున్నది. ఇప్పటివరకు తలుపులు కిటికీలు కొంతవరకైనా తెరచివుంచబడిన సహకార గృహాలు ఈ "సింగిల్ విండో" తో పూర్తిగా మూతబడి వూపిరాడక చచ్చినా ఆశ్చర్యంలేదు!

"సింగిల్ విండో" విషయంలో ప్రభుత్వం ప్రకటించిన ఆశయం వుత్తమమైనదే, ఆదర్శమైనదే, ప్రజాసంక్షేమదాయకమైనదే; ప్రకటింపబడిన లక్ష్యాలు ఎంతవరకు నెరవేర్చబడుతాయనే సమస్య తర్వాతిసంగతి; ఆ సంస్థల ఆవిర్భావానికి ప్రభుత్వం అనుసరించిన మార్గం చూచినపుడు ఈ కొత్తపద్ధతిని ప్రవేశపెట్టడంలో ప్రభుత్వాధిపతులకు చిత్తశుద్ధిలేదని, అది కేవలం తమపార్టీ రాజకీయ ప్రయోజనాలకు వుద్దేశించిందని స్పష్టంగా తేలిపోయింది.

పదిహేను రూపాయలు చెల్లించిన ప్రతిఒక్కడు సొసైటీ సభ్యుడయ్యాడు; సొసైటీ పరిధిలో వున్నాడా లేడా అనే విచక్షణ కూడా లేకుండా వందలు వేలమంది కొత్తగా ఓటర్లవలె చేర్చుకొబడ్డారు; సభ్యత్వరుసుము, ఫొటోఖర్చు, గుర్తింపు కార్డుల సేకరణ ఎవరికివారు భరించలేదు, చేసుకోలేదు; సొసైటీని స్వాధీనంచేసుకోవాలనుకున్న నాయకమ్మన్యులు మంచినీళ్ళప్రాయంగా ఖర్చుపెట్టుకున్నారు. సొసైటీల గ్రూపింగు ఒక కుంభకోణం! అది న్యాయంగా చేర్చబడేగ్రామాల వారందరికీ సౌకర్యంగా వుండేటట్లు జరగలేదు; తమ పార్టీ లేక తమ గ్రూపు గెలవడానికి ఏఏసొసైటీలను కలిపితే అనుకూలంగా వుంటుందో, ఆ విధంగా కలపబడ్డాయి.

పైన వివరించిన రెండిటికంటే ఇంకా అన్యాయమైందిఎన్నికలు జరిగినతీరు. డబ్బుపెట్టి ఓట్లుకొన్నారు; ఓటర్లను చేరవేయడానికి విరివిగా వాహనాలు వుపయోగించారు; అనుమానస్తులైన సభ్యులను ఓటింగులో పాల్గొనకుండాచేయడానికి, తటస్థులను గట్టిపరచుకోవడానికి, స్వంతవారిని ఖుషీచేయడానికి క్యాంపులు నిర్వహించారు; ధారాళంగా ఖర్చుపెట్టారు.

ఈ విధమైన అవినీతితో, అక్రమాలతో, అన్యాయాలతో "సింగిల్ విండో" లను చేతబట్టుకున్న పెద్దమనుషులు సొసైటీల ద్వారా రైతాంగానికి సేవచేయుగలరని ఆశించగలమా? పెట్టిన ఖర్చుకు, పడినశ్రమకు ఇబ్బడిముబ్బడిగా సొసైటీ నిధులను స్వాహాచేయకుండా నిజాయితీగా పరిపాలించగలరని అనుకోగలమా? పోటీలేకుండా, ఖర్చులేకుండా, రాజకీయాల ప్రమేయం లేకుండా ఎన్నికలు జరిగిన పాతరోజులలోనే సహకార సంఘాలు కుళ్ళుకంపు కొట్టాయి. ఇన్ని అక్రమాలతో, అన్యాయాలతో, వ్యయంతో, అధికార దుర్వినియోగంతో ఎన్నికలు జరిగిన ఈనాడు ఈ 'సింగిల్ విండోలు' రైతులపాలిటి శాపాలుకాకుండా వుంటాయా?

డిఫాల్టుకాని సొసైటీలు, సెంట్రలు బ్యాంకులు అరుదు. ఈ విధంగా డిఫాల్టు కావడానికి కారణం లేనిమనుషుల పేర్లతో కూడా లక్షలకులక్షలు అప్పులుతీసుకొని అధిపతులు భోంచేయడమే! అటువంటి దివాలాతీసిన సొసైటీలు, స్వాహాచేసిన పెద్దమనుషులు ఎన్నుకోబోయే సెంట్రల్ బ్యాంకులు ఎంతవరకు ఋణసదుపాయం కల్పించబోతాయో, సింగిల్ విండోలు ప్రజలకు ఎంతవరకు వుపయోగ పడగలవో ఆ రాముడే చెప్పాలి!

జమీన్ రైతు

2.7.1937

"పరాకాష్ఠ జమీందార్ల బొందు"

ఎకరాకుఏనుబడి-ఎనా, క్రూరత్వము నకనాముగుంచేసినారు. మమ్ము. విశలాంగులను జేసినారు. కొంత. లకల గుల్లను జేసినారు.

ఇకమాకు దిక్కెవరు?

ఈ బాధ జరలేము!

(మొదటిపేజీలో పెద్ద కార్టూన్ క్రింద ఈ గేయభాగం ప్రచురించారు. ఎకరాకు ఎనభై రూపాయలశిస్తు విధించి జమీందార్లు రైతులను హింసిస్తున్న సంఘటనను ప్రజల దృష్టికి తెచ్చే ప్రయత్నమది; ఈ పేజీలో మిగిలిన భాగంలోకూడా ఆనాటి కాంగ్రెస్ మంత్రులపై వ్యంగ్య గేయం వుంది.)

నెల్లూరు మునిసిపల్ ఎలక్షన్

నెల్లూరు మునిసిపల్ ఎలక్షను సెప్టెంబరు, అక్టోబరులలో దూరుకుంది. పాత పండితొక్కులు అప్పుడే బొక్కలుతవ్వుతున్నాయి. జిల్లాకంతా బోర్డు తలవంపులు. ఏ ఉద్యమాన్ని గూడ పల్లెలకు పాకించే శిఖ్యాయతిదే! దీన్ని ఆదర్శంగా వుండాలి; కాంగ్రెసు ఈమునిసిపల్ మెల్లప్పుకాల్వలో దూకాల్సా, కనికరా? అనేది మీకూహించ! జిల్లాబోర్డులో అందరు మెంబర్లు కాంగ్రెసు బొట్టుబెట్టుకున్నవారు అయ్యేవారు దొరక్కపోవచ్చు గాని, బోర్డు 46 వేల క్రమంలో, అందులో దరువుకొన, వారిలోను దివ్యమైన మందినో యోగ్యులైన వారిని నిలబెట్టవలెనను సిద్ధాంతం కంటే, యోగ్యులను పెట్టి గెలిపించాలనే సిద్ధాంతం పెట్టుకుంటే మెరిక లు నిగ్గుతేల్తాయి. యోగ్యులు వచ్చిన

50 ఏళ్ల క్రితం ఈ వారం

మటుకే చాలు. ఆధికారంలో కాకుంటే అపోజిషనలో వుంటారు, ఫర్వాలేదు; కాబట్టి కాంగ్రెసువారు ఈవిషయాలన్నీ చర్చించి యుద్ధ సిద్ధం చేయడం అవసరం.

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ

సామాన్య సభ

నెల్లూరు మండల కాం॥ సో॥ పార్టీ సామాన్య సభ కాం॥ సో॥ పార్టీ ఆఫీసు నందు జులై నెల తే 12 ది సాయంకాలం 4 గంటలకు జరుగును.

-వి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి

వెంకటగిరి ఉదంతాలు

మహారాజావారి ఖర్మ క్రతువులు విద్యుక్తంగా నెరవేర్చారు 11 రోజులు. ఖర్చులు 15 వేల రూపాయలకు అందరావేశారు. పొలీసులు ఎస్టేటు వారి దబ్బరాక తక్కిన సామ్మర్లు పుత్రులుగూడ దావదర్శాలు చేశారు.

ఇప్పుడు కుమారరాజా పాత్ర వహించుచున్న శ్రీ వెలుగోటి సర్వజ్ఞకుమార కృష్ణయాచేంద్రులు తండ్రి నిర్యాణానంతరం వెంకటగిరి రాజాగా, జమీందారుగా వ్యవహరింపబడుతున్నారు.

లేటు మహారాజా గోపాలకృష్ణ యాచేంద్రులు 37 వ ఏట తన తండ్రి మరణించెను; లేటు గోవిందకృష్ణ యాచేంద్రులు 37 వ ఏట తనతండ్రి మరణించెను; అట్లే నేటి సర్వజ్ఞకుమార కృష్ణ యాచేంద్రులు 37 ఏట వీరి తండ్రికూడ మరణించిరి.

లేటు మునిరాజగోపాల కృష్ణ యాచేంద్రులు 26-7-1916 న మరణించిరి, తర్వాత 7 మాసాలకు 1917 ఫిబ్రవరిలో శ్రీ గోవిందకృష్ణ యాచేంద్రులవారికి పట్టాభిషేకం జరిగింది. నేటి కొత్త రాజా గారికి ఎప్పుడు పట్టాభిషేకం జరుగుతుందో తెలియదు. పట్టాభిషేకానికి, రాజ్యాధికారానికి సంబంధంలేదు. ప్రభుత్వం మాత్రం ఈ క్రొత్త రాజాను రికగ్నైజ్ చేసినట్లు పోర్టు సెంటు జార్జి గజెట్లో ప్రకటిస్తుంది. అదిమాత్రం ఇంకా జరుగలేదు;

కొత్తనాయకులను సృష్టించండి!

వృత్తి రాజకీయాలతో సంబంధాలు లేని రాజీవ్‌గాంధి ఎన్.టి.ఆర్. గారలు పాలకులుగా వచ్చినా, దశాబ్దాలుగా ప్రజాజీవనాన్ని కలుషితం చేస్తున్న దోపిడీ శక్తులు, అభివృద్ధి నిరోధకులూ ఈ రెండు పార్టీలలో కీలక వ్యక్తులుగానే వున్నారు ఇంకా! అటువంటివాళ్ళు అనుచరులుగా, స్థానిక రాష్ట్ర నాయకులుగా వున్నంతకాలం రాజీవ్‌గాంధీలు, ఎన్.టి.ఆర్.లు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరించగలరు?

జిల్లా విషయం చూసినా అనాదిగా ఆనం, నల్లపరెడ్డాదులే పెత్తనం చెలాయిస్తున్నారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రభావం కొద్దికాలానికే రూపుమాసి

జనవాణి

పోయింది. కొత్త వ్యక్తులుగాని, కొత్త శక్తులుగాని మన జిల్లా రాజకీయాలపై ఇంతవరకు ఎటువంటి ప్రభావం చూపలేకపోయాయి. ఎవరో కొందరు మధ్య మధ్యలో చేసిన ప్రయత్నాలూ విఫలమైనాయి. అయితే ఓటు సమయంలో విజ్ఞతతో వ్యవహరించడంలో మాత్రం నెల్లూరు ప్రజలు పేరు పొందారు.

ప్రగతిశీల పార్టీల కృషి, సాహిత్య సంస్థలు, సాంస్కృతిక ఉద్యమాల ప్రభావం సామాజిక జీవనంలో పెద్దగాలేని దశలో ప్రజలు తమ అనుభవాలనుంచే పాఠాలు నేర్చుకుని, అవగాహన తెచ్చుకుని, రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమే!

ప్రజలు విజ్ఞతతో ఇదివరకే తెర

—కొరవ 7వ పేజీలో

Long Awaited Kawasaki Bajaj K B 100 Motor Cycle is Finally Here at

RUSH

PRAMI AUTO
G. N. T. ROAD, Vedayapalem
NELLORE-4 Phone : 6167

K BAJAJ
Value for Money for years

Sale on First Come First Served basis

NOTE : Bajaj Auto Announces-Company Services and perfect repairs for your Bajaj Vehicles by their Service Engineer at Prami Auto NELLORE. Please utilise this rare opportunity ond make your Vehicle perfect road worthy

కావలెను: 8వ తరగతి వరకు చదువుకొని స్కూటర్లు రిపేరు చేయుటలో కనీసం 3 సంవత్సరముల అనుభవం కలిగి స్వతంత్రంగా పనిచేయుగల్గిన మెకానిక్‌లు కావలెను. అర్హత, అనుభవమునుబట్టి జీతం నిర్ణయించబడును. 10-7-87 లోగా స్వయంగా ఆఫీసుకువచ్చి సంప్రదించండి!

Only Authorised Dealers for Nellore Dist.

రష్యా విప్లవానికిముందే ఇండియాలో మార్క్సుగాలి!

[illegible] ఆంతర్జాతీయ సోషలిస్టు కాంగ్రెస్ 1907 లోనే శివిర భారతదేశం సమస్యలను గూర్చి ప్రస్తావించారు.

రష్యాలో విప్లవం రాగానే ప్రత్యేకంగా తిలక్ తర్వాత తమిళ విప్లవకవి సుబ్రహ్మణ్యభారతి దానిని శ్లాఘించారు. మద్రాసుకు తిలక్ వచ్చినప్పుడు 1919 లోనే, తిరు వి. కళ్యాణసుందరం మార్క్సుగురించి ప్రసంగించారు.

> ప్రొఫెసర్ శేషాద్రి
> పాత కొత్తల
> సమన్వయ
> సమాలోచనలు

[illegible] కార్మికవర్గం ప్రాతినిధ్యం గురించి మద్రాసులో బహిరంగసభలో పేర్కొన్నారు. తిరు. వి. కళ్యాణసుందరంగారి పేరు తమిళనాడులో పెద్దగేయుత అయినారు. ... మద్రాసులో.

ము. శేంద్రనాథరాయ్ (యం. ఎన్. రాయ్) గురించి పేర్కొన వక్కరలేదు కదా. ఆయన మెక్సికోలోవుండి [illegible]

[illegible] 1920 లో మెక్సికో ప్రతినిధిగా (ఇండియా ప్రతినిధిగా కాదు) పాల్గొని, గాంధీని గూర్చి, కాంగ్రెస్ ఉద్యమాన్ని గూర్చి ... చెప్పారు. ... "ప్రపంచ కార్మిక నాయకుడు విప్లవ దురంధరుడు లెనిన్ ఎక్కడ? నేనెక్కడ. నన్ను గురించి ఎవరికీ తెలియదు. అటువంటి నన్ను సమానభావంతో ఆయన ఆదరించారు" అని రాయ్ తన జ్ఞాపకాలలో వ్రాసుకున్నారు.

విప్లవం తర్వాత సోవియట్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత ఆయనను

—కొరకు 11వ పేజీలో

రచన రమణీయం, భావం కమనీయం-
మధురానుభూతుల సంగమం

సతీస్మృతి

తెలుగు సాహిత్యంలో [illegible] కవితా భావకవిత్వం. అది కవియొక్క ఆత్మాశ్రయ భావనాబలంతో హృదయస్పందిగ నుంటుంది. ఇందు కవియొక్క ఆనందము, వేదన, వేడుక, వియోగము కవితావస్తువులుగా నుండును. తల్లావఝుల, వేదుల, పింగళి, కృష్ణశాస్త్రి, రాయప్రోలువంటి కవులీ భావకవిత్వాన్ని రసబంధురంగా, రమణీయంగా రచించి ధన్యులైనారు. ప్రస్తుతం ఆత్మాశ్రయ కవిత్వానికి చెందిన ఖండకావ్యమే 'సతీస్మృతి' కావ్యం. దీని రచయిత శ్రీ దుగ్గిశెట్టి వెంకటరమణయ్యగారు.

రమణీయ రామాయణ కర్త అ. శ్రీ దుగ్గిశెట్టి వెంకటరమణయ్యగారు రచించిన 'సతీస్మృతి' ఖండకావ్యంలో ... కళ్యాణ హేల అను కావ్యము ... కలవు. ... 'సతీస్మృతి' కావ్యం. సతీవియోగంతో సంతప్త హృదయులైన కవి, ... గల ప్రేమాధిక్యమును, రూపగుణములను, సేవా సౌభాగ్యములను, మధుర స్మృతిగా, భావించు కొని, కరుణ మయంగా ... పద్యాల ... ఆత్మాశ్రయ భావుకతను ఛందోబద్ధం చేశారు. ఇందు ప్రియావియోగ జీవితం కవికి దుర్భరం కాగా, శోకం భావావేశంతో కవిత గా రూపొందినది ... హృదయ ...

> గ్రంథ సమీక్ష
> కృతికర్త
> దుగ్గిశెట్టి వెంకటరమణయ్య
> 15/115, వెంకట్రామపురం
> నెల్లూరు-1
> వెల రూ 10.00
> —సమీక్షకుడు—
> సురభి నరసింహం

వెంకటరమణయ్యగారు ... ఆమెను ... సహధర్మ జీవితంలోని అనుభూతిని అక్షరాకృతి చేశారు. ఇందలి పద్యములన్నియు హృదయస్పందన కలవై, కవియొక్క ... వెల్లడించుచున్నవి ...

—కొరకు 8వ పేజీలో

కాలనీకాదు; అదొక కీకారణ్యం!

దర్గామిట్ట జర్నలిస్టుల కాలనీ అను కొని స్పిన్నింగుమిల్లు వర్కర్ల కాలనీ వుంది. మొన్నటిరోజు ఆదారిన వెళ్ళితే అది కాలనీయా కీకారణ్యమా అనిపించింది! మన్నని ... ఒకదానిని చూచిన ... సుందర భవన సముదాయం, పుష్పాలవనాలతో శోభాయమానంగావున్న జర్నలిస్టుల కాలనీకి అనుకొని వుండే ఈ స్పిన్నింగు మిల్లు కార్మికుల నివాసప్రదేశాన్ని చూస్తే స్వర్గానికి నరకానికి వున్నంత తేడాకన బడుతుంది!

... ఎందుచేత అది అంత అనాథగా ... ఎప్పుడైనా ఒక్కసారైనా ఈ కాలనీని సందర్శించారా? ఎందువల్ల అది అంత అనాథగా అధ్వాన్నంగా వుంది? ఇప్పటిలో ఇటువంటి కాలనీలుగాని, ప్రదేశాలుగాని ఇంకెన్ని వున్నాయో మాకు తెలియదుగాని, ఏ కాలనీ అయినా ఏ ప్రాంతమైనా అంత

> సింహపురి
> సమస్యలు

మైనదిగా పరిశుభ్రమైనదిగా పేర్కొనబడే నెల్లూరులో అంతటి దుస్థితిలో వుండడం సింహపురికి గౌరవాన్ని తేజాలదు!

దర్గామిట్ట ప్రాంతంలో రైల్వేస్టేషను రాదా?

నెల్లూరు రోజురోజుకీ పెరుగుతున్న నెల్లూరు నగరం హనుమంతునితోకలా పెరిగిపోయింది. పూర్వం దక్షిణంగా ఎస్. పి. బంగళాయే మునిసిపల్ హద్దు; తూర్పుగా ఏ. సి. నగరేకాదు, మైపాడు రోడ్డులో ... వ్యాపించింది:

—కొరకు 10వ పేజీలో

దర్గామిట్టప్రాంతంలో రైల్వేస్టేషన్ రాదా?

స్పిన్నింగుమిల్లు కార్మికులలో అధిక భాగం ఇక్కడివారు కాదు; శ్రీలంక, బర్మాల నుండి వచ్చిన కాందిశీకుల ... ఈ జిల్లావారుకాదు: అందరూ ... తెలుగువారు ... పనిచేసే ... ఏర్పడిన కాలనీ అది. ... ఎవరి ఇంటి ... కట్టుకోవడం ... వారికి ... ఆదాయం తక్కువ. అందు ... చేతుల్లో ... కష్టపడి ... వుండవచ్చు. కాని వారికి ... ఆ ... పెరిగిపోయాయి. వెదుల్లు తక్కువగా వుండే ... మొదట్లో ... చెందిన ... ఆ కంకర ... రోడ్లులేకపోవడం ... అవి రోడ్లుగాలేవు; ఒకరాతి ప్రదేశంలో ... ఈ కాలనీలో రోడ్లు ... మునిసిపాలిటీవారు! మునిసి

నిర్మల
10 పైసల వక్కపొడి
రుచిలో దానికదేసాటి!

నెల్లూరు మునిసిపాలిటి
నెల్లూరు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి

నెల్లూరు పట్టణములో మంచినీటి కొరత సామాన్య ప్రజానీకమునకు చిక్కు సమస్యగా పరిణమించిన విషయం అందరికి తెలుసు. ఆ కొరతను నివారించుటకు మునిసిపాలిటి తీసుకుంటున్న చర్యలుకూడా మీకు తెలుసని భావించుచున్నాము. కాని కొంతమంది తమ గృహములలోని కొళాయిలకు "మోటారు" అమర్చుకొని హెచ్చుభాగము నీటిని వాడుకొనుటవలన "నీటికొరత తీవ్రత" తగ్గించు ప్రయత్నము ఫలవంతము కావడంలేదని భావింపబడినది. అందువలన పురపాలక సంఘ తరఫిలో ఎవరైనను తమ కొళాయిలకు "ఎలక్ట్రిక్ మోటారు" అమర్చియున్నచో, అట్టివారు సదరు మోటారులను వెంటనే తొలగించవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది.

పైన కోరిన విధముగా "మోటారు" తమంత తాముగా తొలగించనిచో తదుపరి మునిసిపాలిటీ వారిచే గుర్తింపబడిన యెడల, చట్టప్రకారము చర్యలు గైకొనబడును. ... "నీటి కొళాయిలను" శాశ్వతముగా తొలగించబడునని "హెచ్చరిక" చేయడమైనది.

టి. రామచంద్రారెడ్డి
మున్సిపల్ హెల్తాఫీసరు మరియు
కమీషనరు ఇన్‌చార్జి

ముఖ్యవిజ్ఞప్తి: మోటార్లు బిగించిన యిండ్లను గుర్తించిన ప్రజలు మున్సిపల్ అధికారులకు తెలిపి సహకరించవలసినదిగా కోరుచున్నాము.

ఖరీదైన మీ
ఉపకరణములకు
తక్కువ ఖర్చుతో రక్షణ

5.5 కి.వా. (7.5 హా.ప.) వరకు గల త్రీ ఫేజ్ మోటార్లకోసం మరియు 1.5 కి.వా. (2 హా.ప.) వరకు గల సింగిల్ ఫేజ్ మోటార్లకోసం, పంపుసెట్లు, ఎయిర్ కండిషనర్లు, రెఫ్రిజిరేటర్ల రక్షణకోసం అవశ్యకమైన ఎన్నిక.

తయారుచేయువారు:
లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్
ఎమ్.ఎఫ్.1 స్టార్టర్

స్టాకిస్టు:
రామకృష్ణయ్య ఇంజనీరింగ్ కం.
ఫోను: 4974
న్యూటాకీస్ ఎదురుగా — నెల్లూరు-524 001

కోర్టు ఆవరణలో ర్యాడికల్ నిందితునిపై దాడి!

కొరు మెత్తనైతే గుర్రం మీదుగా కళ్ళ మీద కత్తుల్తుందనీ; పోలీసులు చనిపోతే పోలీసు స్టేషన్ల, కోర్టు ఆవరణలు కూడా గూండాగిరీకి నిలయాలుగా మారి పోతే ఇంకేముంది! అంతమే! మా పత్రుంచు ఎర్రపోళ్ళు తో ను కన్న కామెర్లు కలుసుకుంటే, ఎం తకైనా తెగించగలరు; ఎంతటు న్యాయానికైనా ఒడి గట్టగలరు కదా!

1 తేది ఉదయం జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఆవరణంలో ర్యాడికల్ నాయకుడు అల్లం రాధయ్యపై మార్క్సిస్టు కార్య కర్తలు దాడిచేసినతీరు చూస్తే ఈ జిల్లాలో పోలీసువ్యవస్థ ఎంత నిర్వీర్యమై పోయిందో చెప్పకనే అర్థమౌతుంది!

రాధయ్య, సి పి ఎం కౌన్సిలర్ శ్రీ వం తెనకల్లి పాలకొండారెడ్డి హత్యకేసులో ప్రధాన ముద్దాయి, హత్య జరిగినప్పుడు అతను పోలీసులకు చిక్కలేదు. మరొక ముద్దాయి జనమునుగు బాలు దుర్ఘట నలో చనిపోయాడు. మరి ఇద్దరికి శిక్షలు పడ్డాయి.

ఈ కేసు విచారణ పూర్తయినతర్వాత కొంతకాలానికి రాధయ్య పట్టుబడ్డాడు. అతని అరెస్టును నిరసనగా కురిమెర్లలో రాడికల్స్ ఒక బస్సునుకూడా దగ్ధం చేశారు.

పాలకొండారెడ్డి హత్యకు సంబం ధించి, రాధయ్యపైకూడ విచారణ జిల్లా సెషన్స్ జడ్జి 1 తేది ఉదయం ప్రారం భించారు. ఇందుకోసంగా పోలీసులు ఒక వ్యానులో రాధయ్యను కోర్టుకు తెచ్చారు. అప్పటికే దాదాపు వెయ్యిమంది సిపిఎం కార్యకర్తలు కోర్టు ఆవరణలో గుమిగూడి పక్కదైవులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండినారు. విచారణ వాయిదా వేసిన వెంటనే కోర్టు ఆవరణంలోనే తిష్టవేశారు.

విచారణ ముగిసి రాధయ్యను పోలీసులు కోర్టుగదినుంచి బయటకు తీసుక రాగానే, వీరందరూ ఒక్కసారిగా అతన్ని చుట్టుముట్టారట. పోలీసుల చేతిలోనుంచి లాగి, గుంపుమధ్యకు తీసుకునిపచ్చి కొట్టబోయారట. అయితే రాధయ్య వారి మీద దైర్యంగా తిరగబడి, ఎదురుదాడి చేశాడట

> వెయ్యిమంది సి. పి. ఎం. కార్యకర్తలు అల్లం రాధయ్యను
> పోలీసుల ఎదుటే చుట్టుముట్టి మట్టుబెట్టబోయారు!
> అలివికాకపోయేసరికి రాళ్లతో కొట్టారు!

ఈ దుర్మార్గాన్నంతటినీ పోలీసులు గుడ్లప్పగించి చూడడంతప్ప ఏమీ చేయలేకపోయారు. కొంతసేపటి తర్వాత, పెనుగులాటకొంతసేపటి తర్వాత, ఎట్టకేలకు రాధయ్యను గుంపు బైటకు లాగి వ్యాన్‌లో ఎక్కించబోయారట. అదిచూసి, సిపిఎం కార్యకర్తలు రెచ్చిపోయి వ్యాన్‌పై రాళ్లురువ్వారట. వాటిలో కొన్ని రాధయ్యకు మరికొన్ని పోలీసులకు తగిలాయి. రాధయ్యకు ముఖంపై మంచి దెబ్బలట. ఈలోగా డ్రైవరు సమయస్ఫూర్తితో వ్యవహరించి వ్యాన్‌ను స్పీడుగాగుంపునుంచి తప్పించ బట్టి రాధయ్య బ్రతికిపోయాడు.

ప్రమాదకరమైన వక్తృత్వం గల, సి.పి.ఎం. పార్టీ ఆగ్రహానికి గురైవున్న ఒక నిందితుడ్ని, సాధారణ జైలరొంగ అను తెచ్చినట్లు కోర్టుకు తేవడమేమిటి? ఏదో కారణాలు ప్రతిఘటించి సిపిఎం కార్యకర్తలు రాధయ్యను ఏమీచేయలేక పోయారు కాని, వారి చేతిచిక్కి వుంటే ప్రాణాలతో వదిలిపెట్టేవారా? పోలీసులు ప్రమాదాన్ని ముందుగా పసి గట్టలేకపోయినా, కసీసం ఏసు ఊరేగిం పుగా కోర్టుకు వచ్చినప్పుడైనా పోలీసులు తగిన బందోబస్తు చేసివుండాల్సింది. ముందు జాగ్రత్తలు తీసుకొనివుండా ల్సింది. ఆమాత్రం శ్రద్ధకూడా కనపరచ లేకపోయారంటే, జిల్లాలో ఇంక పోలీసు వ్యవస్థ ఎంత మందర ముదనష్టంగావుందో చెప్పకుండానే తెలుసుకోవచ్చు.

★

జవహర్‌భారతి కాలేజికి స్వతంత్ర ప్రతిపత్తిని ఇస్తున్నారు!

కావలి జవహర్‌భారతి కాలేజికి ఒటా నమస్ ప్రతిపత్తి ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలుస్తూంది. రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి చాలా సంవ త్సరాలనుంచి ఇందుకోసమై ప్రయత్నిస్తు న్నారు. ఒకరకంగా కలగంటున్నారన్నా ఆశ్చర్యంలేదు ప్రభుత్వం సూచాయగా అటానమస్ స్టేటస్ ఇవ్వడానికి ఒప్పు కున్నట్లు తెల్పిందట; త్వరలో ఉత్త ర్వులు వస్తాయనికూడా చెప్పారట

కాలేజిని అటానమస్‌చేస్తే డిగ్రీ తర గతులు మాత్రమే వదలవలసివుంటుంది. అందువల్ల ఇప్పుడున్న జూనియర్ తర గతులను విశ్వోదయ బాలుర, బాలికల హైస్కూళ్లకు అటాచ్ చేస్తారని భావింప బడుతున్నది. దాని ఫలితంగా కావలిలో బాలికలకు ప్రత్యేక జూనియర్ కాలేజి ఏర్పడుతుంది.

స్వయంప్రతిపత్తికి అవసరమైన అన్ని హంగులు సమకూర్చడంలో ఇప్పుడు జవహర్‌భారతి పాలకవర్గం నిమగ్నమై వుంది. సిబ్బంది, లెక్చరర్ల సీనియారిటీలకూడా మదింపుచేస్తున్నారట

జిల్లా వార్తలు

అయోధ్య యాత్ర

అయోధ్య విగ్రహం చైత్రయాత్రలో సూళ్ళూరుపేటకు వచ్చిన విగ్రహాలను విశ్వహిందూ పరిషత్ సగౌరవంగా ఆహ్వానించింది. అర్యవైశ్య కళ్యాణ నిల యంలో సీతారాముల కళ్యాణం, కుంభ మార్పనకూడా జరిగింది. చినమాంబట్టు, పెదమాంబట్టు, తేనుగుంట గ్రామాలలో విగ్రహాలను ప్రజల దర్శనార్థం ప్రద ర్శించారు.

గుంటలు గతుకులే గూడూరుకు దిక్కా?

ఎన్నేళ్లు గడచినా, ఎన్ని ప్రభుత్వాలు

—తరువాయి 7వ పేజీలో

కొరుటూరులో 'మత్స్యకవలపురి'

ఇందుకూరుపేట మండలంలోని కొరు టూరులో గ్రామ పునర్నిర్మాణ సంస్థ (వి ఆర్. ఒ) మత్స్యకారులకోసం 58 ఇళ్ళు కట్టించింది. ఈ కాలనీకి 'మత్స్యకవలపురి' అని నామకరణంకూడా చేశారు. ఈ కాలనీ నిర్మాణానికి 8 లక్షల 25 వేలరూపాయలు ఖర్చు అయిం దట. మొత్తం ఖర్చు వి. ఆర్ ఒ. సంస్థే భరించింది.

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివా సులురెడ్డి జూన్ 22తేది కాలనీకి రిబ్బను కత్తిరించారు. జి.ప్ర.ప. ఛైర్మన్ శ్రీ బేగా నారసింహారెడ్డి అధ్యక్షించారు. వి ఆర్. ఒ. డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.ఎ. పండి కాలనీకి ఉదారంగా ఆర్థికసహాయమంద జేసిన ఆస్ట్రియాకేశ వనిత మిస్ 'బ్రిజిటి నాజ్ జెంజర్' తదితరులు మాట్లాడారు. వి.ఆర్ ఒ. మేనేజర్ శ్రీ టి కృపానంద రావు వందనాలు చెప్పారు.

సూళ్లూరుపేట కూరగాయల వ్యాపారులు

సూళ్లూరుపేట రాజగోపాల్‌శెట్టి కూర గాయల మార్కెట్ వ్యాపారుల సంఘం వార్షికోత్సవం జరిపేవల జరిగింది. పంచా యితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వెంకటా చలం అధ్యక్షించారు. సంఘాధ్యక్షుడు శ్రీ. వెంకటేశ్వర్లు కార్యదర్శి శ్రీ ఖాదర్‌షరీఫ్ మాట్లాడారు. సర్పంచ్ శ్రీ కాకంగి రాజగోపాలశెట్టిని వర్తకులు ఘనంగా సన్మానించారు.

SALE BY AUCTION

"A 1969 model Ferguson tractor & trailor bearing registration numbers APQ 3938& APP 5575 in running condition will be sold in public auction on 9-7-1987 at 5-00 P.M. at our office premises. Further particulars can be had from us.

NELLORE FINANCE CORPORATION
AUROBINDO NAGAR - NELLORE-524 003
Phone : 3270

PRESTIGE I.T.I.

(M. G. M. Educational Trust)
Ranganayakula pet. Nellore.

Permanently recognised by Govt. of India.
Affiliation No. DGET 6/1/26/84, Dt, 31-8-1982

Applications are invited from the eligible candidates for admission to the following Trades to be commenced from August 1987 session. Fees will be collected as per goverment order,

1) Draughtsman (Civil) : 2 Years Course S.S.C. Passed.
2) Fitter : 2 Years Course S.S.C. Passed
3) Electrician : 2 Years Course S.S.C. Passed


Application with prospectus are available at office on payment of 5-00 (Rs. Five Only) during office hours. As per the A. P. Educational Acts of 1983 (Act No. 5 of 1983) the Minority Institution is eligible to call for applications directly and admit the candidates as per merit.

Rtn. HAJI Md. HYDER, Chairman
M.M. KHAN, B.E., Mech. Principal & Correspondant

కేవలం రు. 650/- లకే

రెఫ్రిజిరేటర్ ఇవ్వబడును
ఈగతా పైకం సులభవాయిదాల పద్ధతిపై చెల్లించండి!

Leonard
keeps families happy the world over.



- World-class compressor built to last
- Perfectly balanced refrigeration system which saves 25% in power cost
- Ingenious defrost system on 165 & 286 litres
- 5 trouble-free models – 65, 90, 135, 165 & 286 litres

Leonard
Since 1881. Trusted the world over.
Another quality product from BLUE STAR

Available at:
సేల్స్ & సర్వీస్ - అథరైజ్ డీలర్స్ :
M/s. సమ్‌థింగ్ స్పెషల్
పినాకిని సూపర్ మార్కెట్
ట్రంకురోడ్డు (ఫోన్ : 7405) నెల్లూరు

నెల్లూరు గుసగుసలు

విహంగ వీక్షకుడు

బ్యాంకు ఎన్నిక కార్యక్రమం

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ల ఎన్నిక 9 తేదీ జరుగుతుంది. సింగిల్ విండో సొసైటీలనుండి 16 మంది, ఇతర సొసైటీల నుండి 6 మంది, డైరెక్టర్లుగా ఎన్నికౌతారు.

ఈ ఎన్నికకు అభ్యర్థులు నామినేషన్లు 6 తేది ఉదయం 10 నుంచి 2 గంటల లోపల దాఖలు చేయాలి; ఆ రోజే నా మినేషన్ల పరిశీలన: 7 తేది సాయంత్రం 5 గంటల లోగా ఉపసంహరణలు; 9 తేది ఉదయం 8 నుండి 11 గంటల వరకు పోలింగు.

సింగిల్ విండో సొసైటీ సభ్యులు ఎన్నికల అధికారినుండి ధృవీకరణ పత్రం తీసి, ఆ తరం నమూనా సర్టిఫికేట్ తెచ్చుకోవాలి, ఈ రెండూ తెచ్చిన ఓటు హక్కు వుంటుంది. చేనేత, కాంట్రాక్టు లేబర్ తదితర సహకార సంఘాధ్యక్షుల వారి సంతకాలు, ఎన్నిక తేది, పదవీ కాలం ముగిసే తేది తదితర వివరాలు మండల సహకార అధికారులచేత సర్టిఫై చేయించుకొని తీసుకొని రావాలి.

ఇదే ఓటర్లతో ఇదే ఎన్నికల కార్యక్రమంతో, ఇదేరోజు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీకి కూడా ఎన్నిక జరుగుతుంది.

వెంకయ్యనాయుడు

రాష్ట్ర బి. జె. పి. సెక్రటరీ శ్రీ ఎం. వెంకయ్యనాయుడికి ఈమధ్య శ్వాస ప్రతిబంధకంవల్ల బాధ కలిగిందట.

ఇదివరలో అంత్రీకం కాబోలు హైదరాబాదుకు పోతుంటే రాత్రి అకస్మాత్తుగా ఊపిరాడలేదట. గాలికోసం తలుపుతీసి రైలునుండి దూకబోయాడట; ఇతరులు కాపాడారట. తర్వాత భాతిపేట ఆస్పత్రిలో తాత్కాలిక వుపశమనం వైద్యసహాయం తీసుకొని హైదరాబాదులో చికిత్స పొందాడట. మద్రాసులో కూడా చూపించాడట. ఆ జబ్బుకు డాక్టర్లు నామకరణం చేశారు. ప్రాణాయామ మొక్కటే వుత్తమ వైద్యమన్నారట. దాని కోసం వెంకయ్య ఒకపోరాడుతున్నట్లుంది.

నాయుడుగారు ఇప్పుడు నెల్లూరులోనే వున్నారు; నాగురావు నాయుడు వైద్యశాస్త్రం ముందుకు పోయిందిలే. రోగాలు కూడా అంతకంటే ముందుకు వెళ్తున్నాయి. వెంకయ్యనాయుడు ఊపిరి తిరక్కుండా ఉక్కిరిబిక్కిరి చేసి అసలు ఊపిరి తిరక్కుండా చేస్తుందేమో. అది చూడండి!

బాయిల్డ్ రైస్‌మిల్

శ్రీ డాక్టర్ మోహన్ చౌదరి, పి. శివ ప్రసాద్ భాగస్వాములుగా శ్రీపురంధర్ల 'విష్ణు' పేరుతో 27 తేది ఒక బాయిల్డ్ రైస్‌మిల్ మంత్రి శ్రీనివాసులరెడ్డిచేత ప్రారంభోత్సవం జరుపబడింది. జి.ప్ర. ప. ఛైర్మన్ శ్రీ తేగ నారసింహారెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ టి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథులు.

నరవాసన అన్నట్టు అంతా తెలుగు వాసన! మోహన్ చౌదరికి మా విజయాకాంక్షలు!

హత్యేనా?

దర్గామిట్ట రెవిన్యూ కాలనీలో వున్న గవర్నమెంటు హాస్టలు మేట్రన్ శ్రీమతి కనుగొల్లు సుబ్బమ్మ (చిన్నమ్మ) గత 23 తేది రాత్రి తన ఇంట్లో కాల్చుకొని చనిపోయింది. ఆమె వయస్సు 40. ఆమెకు భర్త ఇద్దరు కుమారులున్నారు.

ఆమె రెడ్డి. భర్త కమ్మ కులస్తుడు; ప్రేమవివాహమట. ఆమెవుండేదిక్కడ; అతను వుండేది విజయవాడలోనట.

ఆమె చావుకుముందు అతడు ఇక్కడకు వచ్చివుండినాడట. ఇద్దరి మధ్య కీచులాటలుండినాయట. ఆత్మహత్య అని పోలీస్ జమకట్టి చేతులు కడుక్కున్నట్టుంది; ఆమె అటువంటి పిరికి మనిషి కాదని, ఇది హత్యగానే వుంటుందని ఇరుగుపొరుగువారి అభిప్రాయం. భర్తను పోలీస్‌స్టేషన్‌కు తీసుకపోయి స్టేటుమెంటు కాబోలు తీసుకొని వదిలారట. ఇది సంగతి!

నెల్లూరు ప్రిం॥ మును॥ కోర్టులో

E. P. No. 49/84

O. S. No. 1501/81

వల్లా దశరథరామయ్య —వాది

1) యరటపల్లి బాలక్రిష్ణారెడ్డి తదితరులు —ప్రతివాదులు

2) యరటపల్లి రమణమ్మ

3) కొల్లా మల్ దనమ్మ

4) యల్లటి కాంతమ్మ, సా॥ చదలపాళెం నెల్లూరు తా॥ ఎప్ప్రెజా కోటను

పై నెంబరున పిటిషనులో పెద్యూలు దాఖలా స్థిరాస్తికి యాలం పరత్తులు నిర్ణయించమని పై నెంబరున పిటిషను దాఖలు చేసియున్నందున మీకు గల ఆక్షేపణలను 9-7-87 తేది పగలు 10 గం.కు పై కోర్టుకు హాజరై తెల్పుకో వలెను.

—ఎస్. వి. శర్మ
డి.హో. తరపు అడ్వొకేటు

అధికారదుర్వినియోగానికి పరాకాష్ఠ కలెక్టరు బదలీ!

జిల్లా కలెక్టరు శ్రీ జన్నత్‌హుసేన్‌ను అకస్మాత్తుగా బదిలీ ఉత్తరువులు వచ్చాయి; ఆయన్ను గుంటూరు కలెక్టరుగా వేశారు. ఆయనగారు 12 తేది కలెక్టర్ ఛార్జి ఇచ్చి వెళ్ళారు. మొదను కొంటున్నారు. ఆయన స్థానంలో హైదరాబాదునుండి శ్రీమతి లక్ష్మీపార్థసారథి భాస్కరన్‌గారు నియమింపబడింది.



శ్రీ జన్నత్‌హుసేన్ 19-7-85 తేది కలెక్టరుగా నెల్లూరులో చార్జి తీసుకున్నారు. అంటే పదిహేనురోజులు తక్కువగా రెండేళ్ళు ఆయన నెల్లూరులో వుండినాడన్నమాట.

జన్నత్‌హుసేన్ బదిలీ ఆకస్మికమైనదైనా ఆశ్చర్యాన్ని కల్గించదంలేదు. ప్రభుత్వం మార్చకపోయినా తానుగా మార్పించుకొనిపోవాలనే దృఢ సంకల్పంతో ఆయన వుండినాడని వినికిడి. కాని ఆయన జిల్లా సహకార ఎన్నికల అధికారి; ఎన్నికల తతంగం పూర్తికాలేదు; అటువంటప్పుడు ఈ సమయంలో కలెక్టరును బదలీ చేయడమనేది అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని అందరూ విమర్శిస్తున్నారు; విరసిస్తున్నారు; గర్హిస్తున్నారు! కలెక్టరునుగాని, మరొకరినిగాని బదలీ చేసే హక్కు ప్రభుత్వానికుంది. రెండేళ్ల తర్వాత కలెక్టరును బదలీచేయడం అతకఅనికేతీయం కాదు. కాని ఎన్నికల మధ్యలో మార్చడం అన్యాయం, అక్రమం, అధికార దుర్వినియోగమునేది అందరి అభిప్రాయం. రెవిన్యూ మంత్రి శ్రీనివాసులరెడ్డిగారి ప్రమేయము, ఒత్తిడిలేనిదే ఈ సమయంలో కలెక్టరు బదలీ జరిగివుండదని అందరూ అనుకొంటున్నారు. "చెప్పరానిరాయి, చెవిలోని జోరీగ కంటిలో నలుసు, కాలిముల్లు"గా మంత్రిగారికి కంటకమైవుంటుందేమో కలెక్టరు జన్నత్ హుసేన్‌గారి న్యాయ నిష్పాక్షిక నిర్భీతపాలన? దాని పర్యవసానమే జన్నత్ హుసేన్‌కు ఈ 'శిక్ష'. వరుగుపాడు ఎన్నికపై మంత్రిగారి ఈ దుస్సాహసానికి కారణమని కొందరంటారు. వుండవచ్చునేమో! శ్రీనివాసులరెడ్డిగారి దృష్టిలో బదలీ చేయడం శక్తిసాధింపుగావుండవచ్చు; కాని జన్నత్ హుసేన్ దానిని వరప్రసాదంగా సంతోషం - స్వీకరించివుంటారని మా వూహ. ఉత్తముడైన అధికారికి ఏ జిల్లా అయినా ఒకటే; ఏ పోస్టు అయినా ఒకటే. కాని మంచి అధికారిని పోగొట్టుకున్నందువల్ల నష్టపడేది వున్నదోటు: వాళ్ళపడేది పోతుందోటు అంతవరకే!

జన్నత్‌హుసేన్ సదహారదాం పెద్ద మనిషి; శాంతమూర్తి: సౌజన్యశీలి: న్యాయదృష్టి. నిష్పాక్షికమార్గంలో సత్పరిపాలన వందించిన వుత్తమాధికారి సమావేశాలు, మాటలు, తిట్లు, పాఠం

—కొరవ 7వ పేజీలో

నెల్లూరు టౌన్ దక్షిణపు సగభాగం సినీప్రేక్షకులకు అనుకూలంగా, దర్గామిట్టలో
విశాలమైన ప్రదేశంలో మూడేమూడు క్లాసులతో నయనానందకరంగా,
అత్యంత ఆకర్షణీయంగా నిర్మించిన

కామాక్షి డీలక్స్ థియేటర్

దర్గామిట్ట - నెల్లూరు. ఫోన్స్ : **5066; 6599.**

10-7-87 తేది ఉ॥ 9-49 గం.కు

శుభారంభం

అందరికీ ఇదే మా ఆహ్వానం

సాధు నరశింహరావు
" నారాయణరావు
" నాగేశ్వరరావు



బ్యాంకు ఎన్నికలలో మంత్రి ప్రత్యర్థులమధ్య ఐక్యతసాధ్యమా?

"ఏమిచేశావు గురునాధా" అన్నట్లుగా వుంది సొసైటీ ఎన్నికలలో వివిధ పార్టీల, తీరా వర్గాల బలాబలాలనుగూర్చి చెప్పాలంటే!

ఎన్నికైనవారిలో తెలుగుదేశం, వారి మిత్రపక్షాలబలం తీసుకుంటే 110 అనే మంత్రిగారిమాట కరెక్టు; అందులో పొరపాటేమీలేదు. కాని పార్టీలుగా, వర్గాలుగా విభజించి చెప్పుకోవాలంటే తెలుగుదేశం అభ్యర్థులు 80 మంది మాత్రమే వుంటారు! ఎన్నిక జరిగింది 169 స్థానాలకు; తె. దే. లోని మంత్రిగారి వర్గము; తక్కినవారందరూ ఒకవర్గము కాగలిగితే ఫలితం వూహకందనిదికాదు. కాని అది అంత సులభమని చెప్పలేము 8-9 మధ్య జరుగోబల వ్యవధి వుండిగనా; ఒక్కొక్కరిబుద్ధి జరుపార్ధయినా మారడానికి అవకాశముంటిగదా!

జిల్లాలో మొత్తం సొసైటీలు 193; అందులో నిర్పోటీగా వచ్చినవి 53; హైకోర్టు స్టేతో నిల్చిపోయినవి 24; ఎన్నిక జరిగిన సొసైటీలు 120. ఈ 1983లో ఎన్నికజరిగి ప్రకటించనివి 4. పై 24 పోత నిరంగా చేస్తే డైరెక్టరు ప్రెసిడెంటు ఎన్నికలో పాల్గొనడానికి అర్హతవున్న అభ్యర్థులు 169 మంది.

అంకెలివ్వడం బాగుండలేదుగాని సంఖ్యాబలాన్ని బట్టి చూస్తే ఈ విధంగా వుంటుంది-తె. దే. లోని మంత్రిగారి వర్గం; కాంగ్రెస్, ఆనం, ఎన్. సి., సి. పి. ఎం., బి. జె. పి., సి. పి. ఐ., స్వతంత్ర-అంటే మంత్రిగారు ఎన్నికల నోటిఫికేషను ముందునుండి నెల్లూరులో మకాం పెట్టి వరుల సన్నాహకులలో అధికార ప్రలోభాలను, ఒత్తిడులను ప్రయోగించి కల్పించుటుగా తన సొంత దేశ విశ్వ ప్రయత్నం గావించినా సగం కంటే ఎక్కువ సీటు కోలికపోయాడన్నమాట!

ఇప్పుడు ఏమి జరుగుతుంది? ఏమి జరగాలి? ఎలా జరగాలి? ఏమి జరుగుతుంది అనేది వూహించలేకున్నాము. ఇప్పుడు మంత్రిమీద యుద్ధం ప్రకటించిన తెలుగుదేశం చిల్లరవర్గాలు రెండూ చివరవరకూ ధైర్యం చిక్కబట్టుకొని వుంటగలరా? హైదరాబాదునుండి పార్టీపరిశీలకులు వస్తున్నారట; తుమ్మల చౌదరిగారు కూడా వెంటేస్తున్నారట; రిజిస్ట్రారగటుల పేరుతో వ్యాంగ్యంగా తమ సమస్యలను బంధించబోతున్నారట. చౌదరిగారిసంధానం ఏమిగా వుంటుంది? దాని పర్యవసానం ఏమవుతుంది? చీలికలు అట్లానేవుంటాయా? అతుక్కొంటాయా? ఈ చిల్లర వర్గాలవారుకూడా పలక బలపాలు ఎత్తుకొని "ఎల్లీపురం బడి"కి పోతారా, అబ్సెంట్ అవుతారా? ఇది ప్రాస్తున్న సమయానికి ఇవన్నీ ప్రశ్నలే; తేలని ప్రశ్నలే!

తె. దే. లోని చిల్లర వర్గాలను రెండు సమస్యలు పీడిస్తున్నాయి- ఒకటి ఆశ; రెండవది ప్రతీకారం. రెండింటినీ కలిపి చెప్పాలంటే తమకుక్కి పదవి ప్రాప్తి, రెవిన్యూమంత్రిమీద పగ తీర్పు జరగాలి రెంటూ జరగడం సాధ్యమా?

తెలుగుదేశం బలాబలాలుగాని, చిల్లర పార్టీల వైఖరి, అందులో ముఖ్యంగా ఒక పార్టీ వైఖరి, ఆ పార్టీ అభ్యర్థి ఎవరు అన్నదానిపై ఆధారపడి వుంటుంది. మంత్రిగారి అభ్యర్థి ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి; ఆయన అభ్యర్థిత్వానికి హైదరాబాదు హైకమాండు అంగీకరించి అయనే అభ్యర్థి అయితే సహోదరుని ఓట్లు-అవి ఎన్నయినాగానీ- ప్రత్యర్థికి భాయకుని చెప్పవచ్చునేమో! మరొకరు అభ్యర్థి అయితే ఇంకొక విధంగా పడి ఓట్లు ఇవతలికి 'క్రాస్' చేయవచ్చునంటారు.

ఇంతకూ అభ్యర్థి ఎవరైంది శుక్రవారం వరకు తెలియలేదు. ఎల్లసిరి మాత్రం ఈసారి అదృష్టం తనదేననుకుంటున్నారు. ఈ పదవికూడా అయన దురదృష్టవంతుడేనని ఇతరులంటున్నారు. "అనగం-వినగం" తప్ప అంతరంగిక ఆలోచనలు మనకేమి తెలుసు! తె. దే. చిల్లరవర్గాలలోని రెండోదాని సంగతి వూహించడం కష్టంగావుంది. తెల్లనివన్నీ పాలుకాదు, నల్లనివన్నీ నీళ్ళుకాదు అంటారు; అదేవిధంగా బయటకు కనపడేదంతా నిజమని నమ్మలేముగదా!

కాంగ్రెస్ వర్గాలకు చెందిన అభ్యర్థులందరూ ఒకే గుణరంధ్రిందకు వచ్చేటుంటే, వారిబలం లెక్కకోదగిందిగానే వుంటుంది. మండలాల ఎన్నికలలో కాంగ్రెస్‌కు 'మన్నం' పెట్టిన జిల్లా దక్షిణ ప్రాంతం, సొసైటీఎన్నికలలో ఆలోచనను పూరించినట్లుంది. అప్పుడు పుత్రాప్రహం కల్గించిన ఉత్తరం ఈసారి నీరుగార్చింది! కాంగ్రెస్‌కు తమవిగాక మరికొన్ని కూడా వచ్చే అవకాశం వుంది.

మంత్రి అభ్యర్థిని ఓడించాలని, అయనకొక గట్టిపాఠం చెప్పాలని అందరికీ వుంది. కాంగ్రెస్ వాళ్ళకంటే, తెలుగుదేశంలోనే ఎక్కువగావుంది. అది నెరవేరాలంటే ఏమిజరగాలి? ఎట్లా జరగాలి? మంత్రి వ్యతిరేకులందరికీ కలసి అంగీకారయోగ్యమైన అభ్యర్థి నిర్ణయం జరగాలని ముక్తకంఠంగా వెల్లడవుతున్న అభిప్రాయం. ఆ విషయంలో అందరూ ఏకాభిప్రాయానికి రాగలిగితే గెలుపు తమదేననే నమ్మకంకూడా వీరిలో కనపడుతున్నది. ఎవరికివారు అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ఆశిస్తే ఐక్యత కుదరదు; దానికి ఏదో ఒక ప్రాతిపదిక కావాలి. రాజకీయ పరిశీలకులు సూచిస్తున్న ప్రాతిపదిక మంత్రి వ్యతిరేకవర్గాలలో ఏ వర్గానికి ఎక్కువ సంఖ్యాబలం వుంటుందో వారికి అభ్యర్థిత్వం ఇవ్వాలనేది; సూచన బాగానేవుంది; కాని దానికి అందరూ అంగీకరించాలిగదా!

మంత్రి వ్యతిరేకుల ఐక్యతకు ఇంకొక అవకాశంకూడా లభ్యమవుతున్నది. జిల్లా మార్కెటింగు సొసైటీ ఎన్నికలుకూడా ఆ రోజే అదే సమయంలో జరగబోతున్నాయి. దానికి ఈ సొసైటీ సభ్యులందరుకూడా ఓటర్లు, మార్కెటింగు సొసైటీ వ్యవహారాలు అనంవారికి కరతలామలకం; ఇతరులకు గ్రేస్ లాటి భావంతో సమావం. బ్యాంక్, మార్కెటింగు సొసైటీ రెంటికీ సంబంధించి ఒక అంగీకృతమైన మార్గానికి రావచ్చు అటువంటి అంగీకారానికి రాలేకపోతే ఏమి జరుగుతుంది? వూహించలేని విషయమే అయినా, కాంగ్రెస్ తన వ్యక్తిత్వాన్ని, స్వతంత్ర ప్రతిపత్తిని నిలుపుకుంటుందేమోననిపిస్తుంది. ★

కావలి సి. ఐ. నూకరాజుది సహజ మరణం కాదా?

గత 22 తేది కావలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు పి. నూకరాజు గుండెపోటుతో మరణించారని వార్త వచ్చెను. కాని కావలిలో దట్టంగా అలము కొనివున్న వదంతులనుబట్టి అది సహజ మరణం కాదా అనే అనుమానం కలుగుతున్నది

నూకరాజు ఆరోజురాత్రి ఒక పెండ్లి విందుకు హాజరైనారు; అక్కడనుండి ఒక స్త్రీ ఇంటికి పోయారట; అక్కడ మద్యం పుచ్చుకున్నారంటారు; ఆ తర్వాత అస్వస్థత ఏర్పడింది, అనవులుబాగాకు అది విషప్రయోగంగా వుంటుందా అని అక్కడి ప్రజల అనుమానం. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తీసుకపోయారు గాని శవపరీక్షలాంటివేమీ జరగలేదు అసలు స్థానిక పోలీసుకు అటువంటి అనుమానంగాని, అభిప్రాయంగాని కలిగినట్లులేదు.

కలెక్టరు బదిలీ

(6వ పేజీ తరువ)

పుణ, హూవాదిక్షులతో కాలం వ్యర్థంచేయకుండా. తనతోటి అధికారుల్ని కింది వుద్యోగులను నొప్పించకుండా, నొప్పించి మెప్పించి శాశ్వత గృహనిర్మాణంవంటి అభివృద్ధికార్యక్రమాలను అత్యధికంగా జరిపించి ప్రభుత్వ అభినందనలను,పురస్కారాలను అందుకొన్న వ్యక్తి. గత సంవత్సరం నీరులేక గొంతెండిపోతుండిన మూడులక్షలమంది సింహపురీయులకు గొంతుతడిపిన పుణ్యాత్ముడు, దళారులు లేకుండా, ప్రజావసరాలను ప్రజలనుండి నేరుగావిని వెంటనే పరిష్కరించిన వ్యక్తి. అక్రమాలను అన్యాయాలను నిర్మొగమాటంగా ఎదుర్కొన్న వ్యక్తి. న్యాయానికి, ధర్మానికి, నిజాయితీకి తప్ప తల వంచని వ్యక్తి. జిల్లా సర్వ జన ప్రియత్వాన్ని దండిగా, కొండంతగా సంపాదించుకున్న అరుదైన అధికారి. ఇటీవల కాలంలో పిడరాఘువర తర్వాత ఇటువంటి కలెక్టరు మనకు రాలేదు; మనం చూడలేదు నెల్లూరు మండలీయుల ప్రేమాభిమానాలను చూరగొన్న అన్వర్ హుసేన్ ఎక్కడున్నా,ఏ పదవిలోవున్నా నెల్లూరీయుల స్మృతి పథంలో చిరకాలం నిల్చిపోగలరు!

కొత్తగా వస్తున్న శ్రీమతి లక్ష్మీపార్థసారధిభాస్కరన్ గారికి కలెక్టరుగా ఇది మొదటి పోస్టింగట. చాలా స్ట్రిక్టు ఆఫీసరని పేరు. సుజాతారావు గారివలె పది రుసుములు లేకుంటే అదే పదివేలు!

జనవాణి

(3 వ పేజీ తరువ)

వెనక్కు నెట్టివేసిన వ్యక్తులను మళ్ళీ ముందుకు తేవడానికి కాంగ్రెస్, తెలుగుదేశాలు రెండూ ప్రయత్నిస్తున్నాయి. అందువల్ల సహకార సంఘ ఎన్నికలలో సొసైటీ అధ్యక్షుల పార్టీ, పక్షపాతమేయంలేకుండా ఓటు హక్కును వినియోగించాలని నా విజ్ఞప్తి కొత్తకక్షులు జిల్లా నాయకత్వం చేపట్టడానికి దారి కల్పించాలని కోరిక

మద్రాసు -యడవల్లి హరిప్రసాద్

జిల్లావార్తలు

(5వ పేజీ తరువ)

మారినా, ఎందరు మునిసిపల్ ఛేర్మన్లు, కమీషనర్లు వచ్చిపోయినా గూడూరు మునిసిపాలిటీకి గుంటలు, గతుకుల బ్రతుకు తప్పడంలేదు.

